

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

08 నవంబర్ 2025 పేజీలు : 08 శనివారం


భారతజాతి గర్వించదగ్గ గేయం
## వందేమాతరం


4లో

నెల్లూరు కలెక్టరేట్‌ను
## మోడల్‌గా తీర్చిదిద్దుతాం

- వృద్ధులు, దివ్యాంగులు,ప్రజలకు మెరుగైన సౌకర్యాలు
- కలెక్టరేట్‌లో లిఫ్ట్‌ను ప్రారంభించిన కలెక్టర్ హిమాన్షు శుక్ల


వివరాలు 2లో

టీడీపీ కార్యకర్తలే..
# నా బలం

- మెగా డీఎస్సీపై తొలి సంతకం ద్వారా 16,347 నిరుద్యోగులకు ఉపాధ్యాయ ఉద్యోగ అవకాశాలు
- 18 నెలలో రాష్టానికి 6 వేల 23 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తెచ్చాం
- యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మంత్రి లోకేష్ పని చేస్తున్నారు
- ప్రజాసేవకు అర్థం తెలియని వైసీపీ నేతలు పీ4 గురించి ఏవేవో మాట్లాడుతున్నారు
- జెండా మోసిన ప్రతి కార్యకర్తను ఆదుకుంటాను
- పొరపాట్లు జరిగి వుంటే చెప్పండి సరిదిద్దుకుంటాను
- కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**మనది పేదల ప్రభుత్వం**
**ప్రజా సంక్షేమం కోరే ప్రభుత్వం**



నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :

పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంట పాడులో నిర్వహించిన కోవూరు మండల టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆమె కార్యకర్తలనుద్దేశించి ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తే అధినేత అనే యువనేత మంత్రి లోకేష్ మాటల స్ఫూర్తితో గత ఐదేళ్లలో పార్టీ కోసం కష్ట నష్టాలకోర్చిన కార్యకర్తలను ఆదుకుంటానన్నారు. కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా తనతో నేరుగా చెప్పొకోవచ్చన్నారు. పాత, కొత్త నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసిన కారణంగానే తాను 55 వేల మెజారిటీతో గెలుపొందానన్నారు. తాను అన్యాయాలను సహించనని, అవినీతిని ప్రోత్సహించనని స్పష్టం చేశారు. పొరపాట్లు జరిగి ఉంటే, చెబితే సరిదిద్దుకుంటానని ఆమె కార్యకర్తలను కోరారు. తప్పు చేస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పేశారు. తాను ప్రజాసేవ చేసేందుకు రాజకీయాలలోకి వచ్చిన సేవకురాలినని పేర్కొన్నారు.

మెగా డీఎస్సీపై తొలి సంతకం ద్వారా 16,347 నిరుద్యోగులకు ఉపాధ్యాయ ఉద్యోగ అవకాశాల కల్పించిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. 18 నెలలలో రాష్టానికి 6 వేల 23 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని, యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మంత్రి లోకేష్ చేస్తున్న కృషిని వివరించారు. అనంతరం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం 18 నెలల పాలనలో ఎన్నికలకు ముందు చేసిన -మిగతా 2లో

కోటి సంతకాల సేకరణకు
## ప్రజల్లో విశేష ఆదరణ

**లక్ష్యాన్ని పూర్తి చేసిన 5వ డివిజన్ నేతలు - గడప గడపకు వైఎస్ఆర్‌సీపీ**

నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :



నెల్లూరు నగర నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పూర్తి చేసిన 5వ డివిజన్ ఇంచార్జ్ సానా సుబ్బారెడ్డి, వైసీపీ నేతలను శుక్రవారం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అభినందనలు తెలిపారు. నెల్లూరు వైసీపీ సిటీ కార్యాలయంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన 5వ డివిజన్ ఇన్‌చార్జ్ సానా సుబ్బారెడ్డిని -మిగతా 2లో

## వైభవంగా రుద్రహోమం

- శ్రీ మహాలక్ష్మి అమ్మవారి లక్ష కుంకుమార్చన
- రెండో రోజు ఘనంగా ప్రారంభమైన కార్తీక మాస లక్ష దీపోత్సవం
- వేదమంత్రోచ్ఛారణల మధ్య జరిగిన విశేష రుద్రహోమం
- 108 దంపతులచే శ్రీ మహాలక్ష్మి అమ్మవారి లక్ష కుంకుమార్చన
- పూజల్లో పాల్గొన్న భక్తులు, తీర్థ ప్రసాదాల అందజేత



నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :

నగరంలోని వీఆర్సీ మైదానం వేదికగా నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా రెండో రోజు ఉదయం.. విశేష రుద్రహోమం, 108 దంపతులచే -మిగతా 2లో

# సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపించిన ఎస్పీ




**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులను అనుసరించి స్వాతంత్ర పోరాటానికి ప్రేరణగా నిలిచిన వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నెల్లూరు జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి సమర్పించారు. అనంతరం అన్ని విభాగాల పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో బృందంగా ఏక స్వరంతో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఎస్పీ ఆలపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వందేమాతరం కేవలం ఒక గేయం మాత్రమే కాదని, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో కోట్లాది మంది భారతీయుల హృదయాల్లో స్ఫూర్తిని రగిలించిన జాతీయ గేయం 'వందేమాతరం' అని వివరించారు. భారతదేశం యొక్క స్వేచ్ఛ, ఐక్యత, గర్వం, దేశభక్తికి ప్రతీక అని.. యువతరానికి దేశభక్తిని పెంపొందించడంలో జాతీయ ఐక్యతను బలోపేతం చేయడంలో ఈ గేయం ఒక శక్తివంతమైన సాధనమని తెలియజేశారు. అదేవిధంగా స్వాతంత్ర్య సమయోధులకు ఒక స్ఫూర్తి మంత్రంగా ఈ గేయం మారిందని, ఉరిశిక్షను ఎదుర్కొంటున్న యోధులు తమ చివరి మాటగా వందేమాతరంనే నినాదించే వారిని తెలిపారు. బిపిన్ చంద్రపాల్ వంటి నేతలు ఈ గేయాన్ని దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేశారని, కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ప్రతి భారతీయుడు హృదయంలో స్థానం పొందిన గేయం వందేమాతరం అని తెలియజేశారు. అదేవిధంగా తమ పోలీసు బలగాలు కూడా దేశసేవ, ప్రజాసేవ చేయడంలో ఇందులోని సందేశాల నుండి ప్రేరణ పొందుతారని సూచించారు. వందేమాతరం గేయాన్ని 1875 నవంబర్ 07న బెంగాలీ ప్రముఖ రచయిత శ్రీ బంకిం చంద్ర చటర్జీ రచించారని అనంతరం ఆయన రచించిన ఆనంద మఠం (1882) నవలలు ఈ గేయం ప్రచురించబడిందని అంతేకాకుండా 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ ఈ గేయాన్ని అధికారికంగా జాతీయ గేయంగా ఆమోదించిందని తెలియజేశారు. 150వ సంవత్సరోత్సవాన్ని జరుపుకోవడం వల్ల ఈ గేయం యొక్క చారిత్రక ప్రాముఖ్యతను గుర్తు చేసుకోవడమే కాకుండా భవిష్యత్ తరాలకు దానిలోని నిహితమై ఉన్న దేశభక్తి, త్యాగం యొక్క విలువలను అందించడం కూడా సాధ్యమవుతుందని ఎస్పీ తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొని తమ సుమధుర స్వరాలతో దేశభక్తి తాలుకు ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ భారతదేశ పట్ల గౌరవాన్ని, ప్రేమను, గర్వాన్ని, ప్రతిబింబించేలా వాతావరణం దేశభక్తి స్ఫూర్తితో నిండిపోయింది. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, రూరల్ డిఎస్పి శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పి చంద్రమోహన్, ఏవో చంద్రమౌళి, సిఐలు, ఆర్ఐలు, అధికారులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మరోసారి చెబుతున్నా.. నేను పాలకురాలిని కాను, సేవకురాలిని

- వారానికో రోజు ప్రజా విజ్ఞప్తులు స్వీకరించి సమస్యల పరిష్కారం కోసం కేటాయిస్తాను
- ప్రతి వారం ఒక్కో మండలంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తాను
- ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించడం కోసం ప్రతి మండల కేంద్రంలో కార్యాలయాలు ఏర్పాటు
- ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి తన నివాసంలో నిత్యం గ్రీవెన్స్ నిర్వహిస్తూ వందల్లో సమస్యలను పరిష్కరిస్తున్నాను
- కోవూరు మండల ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడులో పార్టీ ఆదేశానుసారం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆమె ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. కోవూరు మండల పరిధిలోని కోవూరు, ఇనుమడుగు, లేగుంటపాడు, వేగూరు, మోడెగుంట, చెర్లోపాళెం, పోతిరెడ్డిపాళెం, పాటూరు తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి వినతి పత్రాల రూపంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి గ్రీవెన్స్ నిర్వహిస్తూ నిత్యం వందల కొద్ది ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నానన్నారు. పార్టీ ఆదేశానుసారం ఇకపై వారానికోరోజు ప్రతి మండలంలో ప్రజాదర్బార్ నిర్వహణ ద్వారా స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. స్థానిక నాయకులు వారానికో రోజు సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి పాటు పడాలన్నారు. తాను నాయకురాలిని కానని, ప్రజాసేవ చేసేందుకు రాజకీయాలలోకి వచ్చిన సేవకురాలినని, ఆమె తన ఎన్నికల నినాదాన్ని మరోసారి గుర్తు చేశారు.

కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఎంపీపీ తుమ్మల పార్వతి, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు అశోక్ రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఎంపీసీలు కొల్లారెడ్డి సునీల రెడ్డి, నాగరాజు, వేగూరు సర్పంచ్ అమరావతి, టిడిపి నాయకులు కాటంరెడ్డి కృష్ణారెడ్డి, యాకసిరి వెంకటరమణమ్మ, పిచ్చుక మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తలే.. నా బలం

*(మొదటి పేజీ తరువాయి)*

హామీలలో భాగంగా సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసిన విషయాన్ని ఆమె కార్యకర్తలకు గుర్తు చేశారు. ప్రజాసేవకు అర్థం తెలియని వైసీపీ నేతలు పీ4 గురించి ఏవేవో మాట్లాడుతున్నారని, సీఎం చంద్రబాబు ప్రేరణతో సంపన్నులు సమాజ సేవకు ముందుకొచ్చి బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో మార్కెట్ నిర్మాణం, ఇందు కూరుపేట ప్రభుత్వాసుపత్రికి 50 లక్షలతో వైద్య పరికరాలు అందించిన విషయాన్ని ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రస్తావించారు. పదే పదే రైతుల గురించి మాట్లాడే వైసీపీ హయాంలో ఏనాడైనా గిట్టుబాటు ధరకు ధాన్యం కొనుగోలు చేసి 24 గంటలలో ధ్యాన్యం డబ్బుల తో పాటు హమాలీ ఖర్చులు రైతుల ఖాతాలో వేసిన ఉదంతం ఉందా.. అని ఆమె సూటిగా ప్రశ్నించారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అమలు చేస్తున్న



చంద్రబాబు నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఎంపీపీ తుమ్మల పార్వతి, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు అశోక్ రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఎంపీసీలు కొల్లారెడ్డి సునీల రెడ్డి, నాగరాజు, వేగూరు సర్పంచ్ అమరావతి, టిడిపి నాయకులు కాటంరెడ్డి కృష్ణారెడ్డి, యాకసిరి వెంకటరమణమ్మ, పిచ్చుక మధుసూధనరావు పాల్గొన్నారు.

## వైభవంగా రుద్రహోమం..

*(మొదటి పేజీ తరువాయి)*

శ్రీ మహాలక్ష్మి అమ్మవారి లక్ష కుంకుమార్చన నిర్వహించారు. వీఆర్ కళాశాల మైదానంలోని లక్ష దీపోత్సవం ప్రాంగణానికి చేరుకున్న కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గోపూజ నిర్వహించారు. అనంతరం యాగశాలలో వేద పడింతుల మంత్రోచ్ఛరణల మధ్య విశేష రుద్రహోమం నిర్వహించారు. అనంతరం అత్యంత భక్తిశ్రద్ధలతో 108 దంపతులచే శ్రీ మహాలక్ష్మి అమ్మవారి లక్ష కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమాల్లో కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు భాస్కర్ శర్మ, ప్రభాకర్‌రావు, గంధం సునీల్, విజయసారధి, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## నెల్లూరు కలెక్టరేట్‌ను మోడల్‌గా తీర్చిదిద్దుతాం

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** కలెక్టరేట్‌కు నిత్యం వచ్చే వృద్ధులు, దివ్యాంగులు, ప్రజల సౌకర్యార్థం లిఫ్ట్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చెప్పారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లో నూతనంగా నిర్మించిన లిఫ్ట్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు లిఫ్ట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. కలెక్టర్ ఛాంబర్ మొదటి అంతస్తులో ఉండడం వల్ల చాలామంది తనను కలిసేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. వారందరి కోసమే మంచి ఆలోచనతో ఈ లిఫ్ట్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 60 ఏళ్లు దాటిన వృద్ధులు, అనారోగ్య కారణాలతో మెట్లు ఎక్కలేక ఇబ్బందులుపడుతున్న ప్రజలు, ఉద్యోగులకు ఈ లిఫ్ట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రానున్న రోజుల్లో అత్యాధునిక టెక్నాలజీతో ప్రజలకు అవసరమైన అన్ని వసతులను సమకూర్చి కలెక్టరేట్‌ను మోడల్ కలెక్టరేట్‌గా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో డిఆర్‌వో విజరుకుమార్, ఏవో తుమ్మా విజరుకుమార్, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీశైల ఉత్సవమూర్తులకు వేమిరెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** కార్తీక మాస లక్ష దీపోత్సవం సందర్భంగా మూడో రోజు నిర్వహించనున్న శివపార్వతుల శాంతి కళ్యానోత్సవానికి సంబంధించి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఉత్సవ మూర్తులకు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు, శ్రీశైల బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు వేమిరెడ్డి కోటారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం శ్రీశైలం నుంచి భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారి ప్రచార రథం నెల్లూరు నగరానికి విచ్చేయగా వేమిరెడ్డి దంపతులు స్వామివారికి పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తికి చిహ్నం వందేమాతరం

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** భారత స్వాతంత్ర్య పోరాటంలో అందరినీ ఏకం చేసిన గేయం వందేమాతరం అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. వందేమాతరం గేయం దేశ చరిత్రలో ఒక విప్లవమని పేర్కొన్నారు. కశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు యావత్ జాతిని ఏకం చేసిన సమర నినాదానికి 150 ఏళ్లు పూర్తవడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య కాంక్ష రగిల్చడంలో వందేమాతరం గేయం ప్రాధాన్యత ఎంతో ఉందని చెప్పారు. ఎందరో త్యాగధనుల నోటి వెంట పలికిన వందేమాతరం.. వారి స్ఫూర్తిని ఆశయాలను నిత్యం మననం చేస్తోందని చెప్పారు. సమాజంలో నేటికీ ఈ వందేమాతరం స్ఫూర్తి అవసరమన్న ఆయన.. భాషలు వేరైనా మనదంతా ఒకటే జాతి అన్న విషయాలను స్ఫురణకు తెస్తోందని, ప్రతి ఒక్కరూ కలసిమెలసి దేశ సమగ్రాభివృద్ధిలో భాగం కావాలన్నారు.

## కోటి సంతకాల సేకరణకు ప్రజల్లో విశేష ఆదరణ

*(మొదటి పేజీ తరువాయి)*

డివిజన్ కోఆర్డినేటర్ ఇబ్రహీం, పలువురు వైసీపీ నేతలను వైఎస్‌ఆర్‌సీపీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అభినందించారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కింద పూర్తి చేసిన 2 వేల పత్రులను వారు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి అందజేశారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుతో.. వైఎస్‌ఆర్‌సీపీ నేతలు ఉత్సాహంగా పని చేసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేస్తుండడం సంతోషకరమని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ప్రజల నుంచి కూడా కోటి సంతకాలను సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుండడం అభినందనీయమని తెలిపారు. కోటి సంతకాల సేకరణ ఉద్యమ కార్యక్రమంతో.. ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోక తప్పదన్నారు.

# ప్రాణాంతక క్యాన్సర్లపై అవగాహన కలిగి ఉండాలి

## రేడియేషన్ ఆంకాలజిస్ట్ నారాయణ హాస్పిటల్ డాక్టర్ పి.గురుసాయి, రత్నప్రియ




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా), నారాయణ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం చైతన్యపురిలోని సుస్మిత నర్సింగ్ కాలేజీ నందు క్యాన్సర్‌పై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణ హాస్పిటల్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ పి.గురుసాయి రత్నప్రియ పాల్గొని మాట్లాడుతూ.. క్యాన్సర్ అనేది శరీరంలోని కణాలు అదుపుతప్పి నిరంతరం పెరుగుతూ ఉండే పరిస్థితి అని, సమయానికి గుర్తిస్తే చికిత్స సాధ్యమే అని తెలిపారు. ప్రధానంగా శరీరంలో ఏదైనా గడ్డ లేదా ముద్ద కనిపించడం, దీర్ఘకాలిక దగ్గు లేదా గొంతులో మార్పు, అనవసరంగా బరువు తగ్గడం, అలసట, గాయాలు లేదా పుండ్లు నయం కాకపోవడం. అధిక రక్తస్రావం క్యాన్సర్‌కి కారణాలున్నారు. సమయానికి వైద్యున్ని సంప్రదించడం, పొగాకు, మద్యం వాడకం మానడం, ఆరోగ్యకర ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం ద్వారా క్యాన్సర్‌ను నివారించవచ్చని ఆమె సూచించారు. క్యాన్సర్ శస్త్రచికిత్స విధానాలలో అధునాతన చికిత్స అయిన రోబోటిక్ విధానంతో అతి తక్కువ రక్తస్రావంతో, తక్కువ నొప్పితో చికిత్స అందించవచ్చని తెలిపారు, ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ బాధితుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోందని, క్యాన్సర్‌ను సకాలంలో గుర్తించడం, సరైన చికిత్స అందించడం చాలా ముఖ్యమని అన్నారు. ప్రాణాంతకమైన క్యాన్సర్లపై అవగాహన ఎంతో అవసరమని, క్యాన్సర్‌కు కారణమయ్యే అనేక కారణాలలో పర్యావరణం, జీవనశైలిలో మార్పులు, ప్లాస్టిక్ వినియోగం సంబంధిత కారణాలతోనే 80 నుంచి 90 శాతం మంది ఈవ్యాధి బారిన పడుతున్నారని, ముున్ముందు ప్రతి ఇంట్లో ఒక క్యాన్సర్ రోగి ఉండేపరిస్థితి రావచ్చునన్నారు. రొమ్ము క్యాన్సర్ నివారణకు మహిళలు స్వీయ పరీక్షద్వారా వ్యాధిని కనుగొనవచ్చని అన్నారు. ప్రధమచికిత్సలు అందించే పీఎంపీలు క్యాన్సర్ పై ప్రజలను జాగృతంచేస్తూ ఇలాంటి అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ముందుగా చైతన్యపురి, గాంధీనగర్‌లో క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆంకాలజిస్ట్ డాక్టర్ పి.గురుసాయి హరిప్రియను ఏజీఎం చంద్రశేఖర్ రెడ్డిని పీఎంపీలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లికార్జున్, హాస్పిటల్ ఏజీఎం అలిమిలి చంద్రశేఖర్ రెడ్డి, పిహెచ్‌పి జిల్లా గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, నర్సింగ్ స్కూల్ కరస్పాండెంట్ పామూరు మల్లికార్జునరావు, ట్యూటర్ గార్ల శిల్ప, జిల్లా పి.హెచ్.పి అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, కే.రామ రాఘవయ్య, పిఆర్‌ఓ షేక్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రారంభం



**కావలి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం సాయినగర్‌లో 2024-25వ సంవత్సరంలో ప్రారంభించారు. ప్రిన్సిపాల్‌గా డైరెక్టర్‌గా కరస్పాండెంట్‌గా ఉన్నత విద్యాశాఖ, ఇంటర్మీడియట్, డిఈడి, లాంటి కళాశాలలను నిర్వహించి ఉన్నత విద్యాసాయిలలో కావలసిన ప్రాథమిక నైతిక విలువలు నర్సరీ నుండి హైస్కూల్ వరకు ఎలాంటి ఫౌండేషన్ కావాలో విద్యార్థికి మానసిక ఉల్లాసభరితమైన విద్య ఎంతవరకు అవసరమో ఆ అనుభూతి కరస్పాండెంట్ అయ్యలరెడ్డి పొంది ఉన్నారు. గత 2024-25 సంవత్సరంలో శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ప్రారంభించారు. నర్సరీ నుండి 7వ తరగతి వరకు ప్రభుత్వ గుర్తింపు అనుమతులు లభించాయి. 2025-26వ సంవత్సరంలో 8వ తరగతి నుండి పదో తరగతి వరకు ప్రభుత్వ గుర్తింపు ఆర్‌సి నెంబర్ 281924100098 జీటీఆర్ 2025 ఆర్డర్ స్కూలుకు రావడం అర్షించతగ్గ విషయమని శ్రీ సాయి హైస్కూల్లో చదివే ప్రతి విద్యార్థికి ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు తల్లికి వందనం స్కాలర్షిప్ 13వేల రూపాయలు ప్రభుత్వం తరఫున ఈ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థిని, విద్యార్థికి అందిస్తుందని ఇంకా వివిధ సేవా కార్యక్రమాల్లో దాతలు వితరణ ద్వారా కొంత మందికి స్కాలర్షిప్ కూడా ఇప్పించడం జరిగిందని, సీబీఎస్, సీఐసీఎస్ ఈ ఇంటిగ్రేటెడ్ సిలబస్లతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులను తయారు చేయడమే ఈ పాఠశాల యొక్క లక్ష్యమని ఆ దిశగానే ఈ పాఠశాలను ప్రారంభించడం జరిగిందని, అలాగే అన్ని రకాల కాంపిటీషన్ పరీక్షలకు విద్యార్థులను ప్రిపరేషన్ చేసేందుకు ఒక ప్రణాళిక ప్రకారం అనుభవిజ్ఞు లైన ఉపాధ్యాయులు క్యాంపస్‌లో ఉండడం, అలాగే పాఠశాలలోనే పిల్లలను చూచుకొనుటకు ప్రత్యేక శ్రద్ధతో ఆయాలు, వ్యాన్ సౌకర్యం ఆహ్లాదకరమైన క్రీడా ప్రాంగణం, గాలి, వెల్తురు గల క్లాస్‌రూములు ప్రతి విద్యార్థిని, విద్యార్థులు చక్కని ఇంగ్లీష్ మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం మానసిక వికాసంతో ఈ ఉన్నత పాఠశాల యొక్క ప్రత్యేకతలు కల్పిస్తున్న పాఠశాల కరస్పాండెంట్‌కు అధ్యాపక బృందం ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో విద్యార్థులకు హాస్టల్ కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కాబట్టి తల్లిదండ్రులు తమ విద్యార్థులను దూర ప్రదేశాలకు కాకుండా దగ్గర్లో ఉన్న అన్ని వసతుల్లో కూడిన, నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులతో నడిపించబడుతున్న శ్రీసాయి ఉన్నత పాఠశాలలో తమ విద్యార్థుల భవిష్యత్తును పరీక్షించుకోవాలని కోరారు.

## బస్టాండును సందర్శించిన ఉదయగిరి డీఎం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు ఆర్టీసీ బస్టాండు ప్రాంగణాన్ని శుక్రవారం ఉదయగిరి డీఎం రమేష్ కుమార్ సందర్శించారు. బస్టాండ్‌లోని ప్రయాణికులకు అందుతున్న వసతులు సౌకర్యాలను పరిశీలించారు. బస్టాండు ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ప్రయాణికులు అసౌకర్యానికి గురికాకుండా పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్త వహించాలన్నారు. ప్రయాణికులు విశ్రాంతి తీసుకునేందుకు కుర్చీలు ఫ్యాన్లు ఉన్నాయని బస్సు కోసం వేచి ఉండే ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు చూడాలన్నారు. బస్సు వేళల పట్టికను పరిశీలించి అందుకు అనుగుణంగా బస్ సర్వీసులు తిరుగుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కార్గో నిర్వాహకులు శ్రీనివాసులు, బస్టాండు పర్యవేక్షకులు కృష్ణారెడ్డిలు ఉన్నారు.

## పాలవెల్లి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వంటేరు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం వైకుంటపుర వాస్తవ్యులు ప్రముఖ కాంట్రాక్టర్ పాలవెల్లి పద్మనాభరెడ్డి ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన విషయం అందరికీ తెలిసినదే, అయితే ఆ సమయంలో అమెరికా పర్యంటలో ఉన్న కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం కావలి పట్టడానికి రావడం జరిగింది. అనంతరం వైకుంఠపురంలో ఉన్న పాలవెల్లి పద్మనాభరెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు అలాగే ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

## వందేమాతరం@ 150 ఏండ్లు పూర్తి




**బోగోలు, మేజర్‌న్యూస్ :** భరతజాతి బానిసత్వ విముక్తి గీతంగా విశేషాధరణ పొందిన 'వందేమాతరం' గేయానికి నవంబర్ 7వ తేదీ నాటితో 150 ఏండ్లు నిండాయి. నాడు బానిస సంకెళ్లలో చిక్కుకున్న మన దేశానికి ఈగీతం ఒక నూతన శ్వాస. ఈ నినాదమే ప్రజల్లో స్వాతంత్ర్య చైతన్యాన్ని మేల్కొలిపి, దేశమంతా ఒకే తాటిపై నడిపించింది. భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించుకోవడానికి జరిగిన పోరాటం దాదాపు రెండు శతాబ్దాల పాటు సాగింది. ఈ సుదీర్ఘ స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో పోరాటయోధులు తమ ధన, మాన, ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశారు. ఆ సమరంలో 'వందేమాతరం' ఒక స్పూర్తి మంత్రంగా మారింది. ఇది కేవలం గీతం కాదు, మనోబలం, మాతృభూమి పట్ల ప్రేమ, ఆత్మవిశ్వాసాల కలయిక. నిరంకుశ బ్రిటీష్ పాలకులు స్వాతంత్ర్యం కోసం పోరాడినవారిపై ఉక్కుపాదం మోపుతూ, వారిని చిత్రహింసలకు గురిచేసేవారు.వందేమాతరం 150 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బిట్రగుంట పోలీస్ స్టేషన్ నందు కావలి రూరల్ సీఐ పాపారావు ఆధర్వంలో స్థానిక పాఠశాల విద్యార్థులుకు వందేమాతరం గేయం గొప్పతన గురించి వివరించి వందేమాతర గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో బిట్రగుంట ఎస్.ప్రభాకర్, స్థానిక టీడీపీ నాయకులు మాలేపాటి నాగేశ్వరరావు, చిలకపాటి వెంకటేశ్వర్లు, లెల్లపల్లి సుధీర్ బాబు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన మున్సిపల్ కమిషనర్



**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల మంగళకారములు ఏర్పడిన వాయుగుండం తుఫాన్‌గా మారి రాష్ట్రంలోనే అత్యధిక వర్షపాతం కావలిలో నమోదవడం జరిగింది. తుఫాన్ ప్రభావం వల్ల అర్బన్ ప్రాంతంలో ముందుస్తు చర్యలలో భాగంగాలో తట్టు ప్రాంతాలను గుర్తించి అక్కడ గుడిసెల్లో నివసిస్తున్న హరిజన, గిరిజనులు, ఇతరులను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి కావలసిన ఆహారం, నీరు, విద్యుత్తు సకాలంలో ప్రజలకు సహాయ చర్యలలో భాగంగా ఎక్కడ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా సురక్షితంగా ఎదుర్కొన్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైక్లోన్ ఫైటర్ అవార్డును అందించడం జరిగింది. శుక్రవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## కార్తీక వన సమారాధన పోస్టర్ ఆవిష్కరణ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన నవంబర్ 16వ తేదీన బోగోలు మండలం ముంగమూరు జంక్షన్ పక్కన వనమిత్ర ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం కార్తిక వన సమారాధన కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని హాజరు అవ్వాలని ఆర్యవైశ్య నేతలు కోరారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య చేతుల మీదుగా కావలి ఆర్యవైశ్య సంఘం కార్తీక వన సమారాధన నిర్వహించు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# భారతజాతి గర్వించదగ్గ గేయం వందేమాతరం : జీఎం వీబీఆర్

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** యావత్ భారతదేశం గర్వించదగ్గ గేయం 'వందేమాతరం'అని ఈ గేయాన్ని రచించిన బంకిం చంద్ర చటర్జీ చిరస్మరణీయులని నారాయణా విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని రామలింగాపురం నందుగల నారాయణ కాన్సెప్ట్ స్కూల్‌లో వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులతో వందేమాతరం గీతాలపాన కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది విద్యార్థులు ఏకకంఠంతో గేయాన్ని ఆలాపిస్తూ తన్మయత్వం చెందారు. ఈ కార్యక్రమానికి నారాయణ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి హాజరై విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ.. దేశ సమైక్యతను చాటే వందేమాతరం గేయాన్ని రచయిత బంకిం చంద్ర చటర్జీ రచించడం జరిగిందన్నారు. స్వాతంత్ర పోరాటంలో ఉద్యమకారులకు స్ఫూర్తినిస్తూ సామాన్యులను సమరయోధులుగా ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఈ సందర్భంగా బంకిం చంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్కూల్ ఏజీఎం నరేంద్రరెడ్డి మాట్లాడుతూ..



విద్యార్థులు అందరూ ఇకమత్యంతో మెలగడం విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని తెలిపారు. కార్యక్ర మంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్స్ వెంగళరావు, సోనీ, అకాడమిక్ డీన్లు రాఘవేంద్ర, వినీల్, వైస్ ప్రిన్సిపాల్స్ వెన్నెల, సల్మ, బిందు, ఏవోశివ రంజిత్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడింది.

# అకస్మాత్ తనిఖీలు నిర్వహించిన విజిలెన్స్ అధికారులు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని సైదాపురం పంచాయతీలో కమ్మవారిపల్లికి చెందిన గిరిజన కులానికి చెందిన ఏకోలు సీనయ్య అనే వ్యక్తి రాయి యాడ్‌పై విజిలెన్స్ అధికారులు అకస్మాత్ తనిఖీలు నిర్వహించారు. అయితే గతంలో 17/07/2024 తారీకున ఏకోలు సీనయ్య అనే వ్యక్తికి సోకాస్ నోటీసు ఇచ్చి యాడ్‌లో ఉన్నటువంటి రాయిను 450 టన్నులుగా నిర్ధారించి దానికి 4,99,770 రూపాయలు ఫైన్ వేసి సీజ్ చేయడం జరిగింది. అయితే అదే రాయి యాడ్లో నుండి తొలగించారా లేదా అన్న విషయాలపై శుక్రవారం మైనింగ్ విజిలెన్స్ అధికారులు అకస్మాత్ వచ్చినటువంటి మైనింగ్ అధికారాలు యాడ్‌లో రాయిని తనిఖీ చేసి విలేజ్ రెవెన్యూ అధికారి హజరత్ దగ్గర లిఖితపూర్వకంగా లెటరు రాయించుకుని రాయి ఉన్నదని నిర్ధారించుకున్న అధికారులను వివరణ అడగగా మేము ఒంగోలు డీడీ ఆదేశాల మేరకు తనిఖీ చేయడం జరిగిందని మైనింగ్ అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా వచ్చినటువంటి అధికారులు డీడీ ఆదేశాల మేరకు ఆ ఒక్క విషయం తప్ప పాత్రికేయులకు అడిగినటువంటి సమాధానాలకు ఏ ఒక్క అధికార కూడా కనీసం వారి పేర్లు కూడా చెప్పకపోవడం సమాధానం ఇవ్వకపోవడం గమనార్హం.

# సాయం అందని నేతన్నలను సందర్శించిన మిడతల రమేష్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని పలు ప్రాంతాలలో మగ్గాలు ఉండి ఉపాధి కోల్పోయిన కార్మికులు తుఫాన్ సాయం అందలేదని ఆందోళన చేస్తున్నారు. వాస్తవాలు తెలుసుకునేందుకు నారాయణరెడ్డిపేటలోని చేనేత మగ్గం గుంటలను సందర్శించారు. సొంత కరెంట్ మీటర్లు ఉన్నవారికి ప్రభుత్వ జాబితాలో పేర్లు ఉన్నవారికి మాత్రమే తుఫాన్ సహాయం అందిందని అయితే మా గ్రామంలో 370 మంది అర్హులు ఉన్నారని సగం మందికి న్యాయం జరగలేదని నేతన్నలు మిడతల రమేష్‌కు వివరించారు. స్వయంగా చేనేత జౌళి శాఖ అధికారులు సందర్శించి తుఫాన్ సాయం అందుతుందని హామీ ఇచ్చిన కుటుంబాలకే సహాయం అందలేదని చేనేత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. వర్షాల నెమ్ము వాతావరణం వలన డిజైన్ అట్టలు మెత్తబడిపోయాయి. నూలు మెత్తబడింది. వీరందరూ 15 రోజులు పని దినాలు కోల్పోయారు. రాట్నం వడికితే కానీ నూలు మగ్గం మీదకు రాదు. రాట్నం వడికే వారిని చేనేత కార్మికులుగా అధికారులు గుర్తించక పోవడం బాధాకరమైన అంశం అని రమేష్ తెలిపారు. జిల్లాలో 3700మంది గుర్తింపు కార్డులు పొంది పని దినాలు కోల్పోయిన నేతన్నలలో 700మందికి కూడా తుఫాన్ సాయం



అందకపోవడంలో ఎక్కడ పొరపాటు జరిగినట్లు రమేష్ భావిస్తున్నామన్నారు. నేతన్నలకు సాయం అందకపోవడం పై ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తామని రమేష్ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, ఎం.రమేష్ రెడ్డి, బుధవరపు బాలాజీ, సోమగోపాల్, ఐక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం సమూహ గానంతో ర్యాలీ




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** జాతీయ గీతం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాన్ని జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. బంకించంద్ర ఛటర్జీ స్వరపరిచిన 'వందేమాతరం' అనే జాతీయ గీతాన్ని రాజ్యాంగ సభ ఆమోదించింది. మహారాష్ట్ర ప్రభుత్వం తన 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని పాఠశాలల్లో వందేమాతరం పూర్తిగా పాడటం తప్పనిసరి చేసింది. 'వందేమాతరం' గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తరుణంలో సైదాపురం మండల కేంద్రంలోని సైదాపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రభుత్వం ఆధ్వర్యంలో సైదాపురంలోని పలు ప్రజా ప్రదేశాల్లో వందేమాతర గీతాన్ని సమూహంగా ఆలపించనున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాలలు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు, పోలీసులు, ఆటో డ్రైవర్లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొననున్నారు.

# జాతీయ సేవా క్యాంపులో డా.కరుణాకర్



**నెల్లురు సిటీ, మేజర్‌న్యూస్ :** ఇనమడుగులోని జునియర్ కళాశాల వారు ఇనమడుగులోని చుండిగుంట ప్రాంతంలో నిర్వహిస్తున్న క్యాంపులో ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సేవ చేయడంలో విధ్యార్థి పాత్ర, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం గురించి వివరించారు. అలానే జాతీయ క్యాన్సర్ దినోత్సవం పురష్కరించుకుని క్యాన్సర్ గురించి అవగాహన కలిగించారు. తెలుసుకున్న విషయాలను పాటించడమే కాదు గ్రామంలోని వారందరికి అర్దమయ్యేలా వివరించాలని తెలియజేశారు. అనంతరం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రైమరి స్కూలునందు ఆలపిస్తున్న కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో జూనియర్ కాలేజి స్టాఫ్, స్టుడెంట్స్, ప్రాథమిక పాఠశాల టీచర్, విధ్యార్దులు పాల్గొన్నారు.

# పోలీస్ వెల్ఫేర్ డే నిర్వహించిన ఎస్పీ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీస్ సిబ్బంది వారి సమస్యలను తనకు నిర్భయంగా తెలియజేసుకోవచ్చునని, సిబ్బంది సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారిస్తామని జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల తెలియజేశారు. అందులో భాగంగా జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వారి యొక్క సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ పోలీస్ వెల్ఫేర్ డే(గ్రీవియన్స్ డే)ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో మరియు ఆయా విభాగాలలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది వారి యొక్క సమస్యల గురించి (ట్రాన్స్ఫర్, రిక్వెస్టులు, మెడికల్ సమస్యలు) స్వయంగా జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. అనంతరం సమస్యలను కులంకుషంగా విన్న ఎస్పీ సాధ్యాసాధ్యాలు పరిశీలించి వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతానని సిబ్బందికి భరోసా కల్పించారు. సిబ్బంది నుంచి వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత జిల్లా పోలీస్ కార్యాలయం అధికారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

## ఆర్మీ ఉద్యోగి ఇంట్లో చోరీ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని బాలాజీ నగర్ నందు నివాసముంటున్న ఆర్మీ ఉద్యోగి మంతు వెంకటేశ్వర్లు ఇంట్లో చోరీ జరిగిందని బాధితులు తెలిపారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు మంతు వెంకటేశ్వర్లు బంధువుల వివాహానికి హాజరయ్యేందుకు గత ఆదివారం వైజాగ్ వెళ్లారు శుక్రవారం తెల్లవారుజామున స్వగృహానికి చేరుకున్నారు రాగానే ఇంటి ప్రధాన ద్వారం పగలగొట్టి ఉండటం గమనించి లోపలికి వెళ్లి చూడగా పదివేల రూపాయలు నగదు 250 గ్రాములు వెండి రెండు మొబైల్ ఫోన్లో చోరీకి గురైనట్లు గుర్తించామని తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులకు సమాచారాన్ని అందించారు. ఎస్ఐ సంఘటన స్థలానికి వెళ్లి చోరీ జరిగిన ఘటనను పరిశీలించారు. ఈ విషయంపై ఎస్ఐ మాట్లాడుతూ చోరీ జరిగిన విషయంపై ఫిర్యాదు ఇవ్వాలని కోరగా బాధితుడు తనకు కేసు అవసరం లేదని తెలిపారని తెలిపారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష




**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** వ్యక్తిగత కక్షతో నిద్రిస్తున్న ఒక మహిళపై పెద్ద సిమెంట్ రాయి వేసి ఆమెపై హత్యాయత్నం చేసినట్లు నమోదైన కేసులో నిందితుడు రాయపాటి వీర రాఘవయ్యపై ఆరోపణలు రుజువైనందున నిందితుడికి 10 సంవత్సరాల కఠిన జైలు శిక్ష, వివిధ సెక్షన్లల కింద రూ.2,000 రూపాయల జరిమానా విధిస్తూ నెల్లూరు 8వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జ్ ఎంఏ సోమశేఖర్ శుక్రవారం తీర్పు చెప్పా రు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి.. చిల్లకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తిక్కవరం ఎగువ హరిజనవాడకు చెందిన నిందితుడు వీరరాఘవ య్యకు ఫిర్యాది వెంకటలక్ష్మికి నడుమ వ్యక్తిగత కక్షలు ఉండేవి. ఈ నేపథ్యంలో 2017 అక్టోబర్ 1 తెల్లవారుజామున 2 గంటల సమయంలో నిందితుడు వీరరాఘవయ్య ఫిర్యాది ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించి నిద్రిస్తున్న వెంకటలక్ష్మి తలపై పెద్ద సిమెంట్ బండ వేసి చావు అని పరార య్యాడు. ఈ సంఘటనలో తీవ్ర రక్త గాయాలైన ఫిర్యాది లక్ష్మి వాళ్ళ బంధువులు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కొరకు తీసుకెళ్లి జరిగిన విషయాలపై చిల్లకూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అందిన ఫిర్యాదు మేరకు చిల్లకూరు పోలీసులు నిందితుడు వీరరాఘవయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. కేసు విచారణ అనంతరం న్యాయమూర్తిపై తీర్పు చెప్పారు. కేసును అప్పటి చిల్లకూరు ఎస్ఐ కే.శ్రీనివాసరావు దర్యాప్తు చేశారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని సబ్ స్టేషన్ పరిధిలోని చాకలకొండ మాధవ నగర్ నందు గల సబ్టేషన్ నందునందు మరమ్మత్తులు చేపడుతున్నందున పద్యంలో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్ కో ఏఈ నాగూర్ వలి తెలిపారు. ప్రతి రెండవ శనివారం విద్యుత్ సబ్ స్టేషన్ నందు అవసరమైన మరమ్మతులు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు కావున ప్రజలు సహకరించవలసిందిగా కోరారు.

# రైతు సంక్షేమమే మా లక్ష్యం : ఎమ్మెల్యే కాకర్ల

## రైతులకు యూరియా, శనగ విత్తనాలను పంపిణీ



**దుత్తలూరు/వింజమూరు, మేజర్‌న్యూస్ :** దుత్తలూరు మండల కేంద్రంలో రైతు సంక్షేమం లక్ష్యంగా రైతు భరోసా కేంద్రం వద్ద ఒక విశిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ రైతులకు యూరియా ఎరువులు, శనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల వ్యవసాయ కార్యకలాపాలకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సమయానుకూలంగా అందించడమే కాకుండా, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేష్ మాట్లాడుతూ.. ప్రతి రైతుకు సమయానికి ఎరువులు, విత్తనాలు పొందేలా చర్యలు తీసుకునేలా ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలగకుండా అధికారులు సమర్థవంతంగా పర్యవేక్షణ చేసేలా, రైతులకు అశాంతి చెందకుండా, వ్యవసాయ సీజన్ సజావుగా సాగేందుకు ప్రభుత్వం ప్రతి స్థాయిలో సహకరిస్తుందని అన్నారు. అలాగే ఆయన రైతుల సమస్యలను సమయానికి పరిష్కరించి, వారికి అవసరమైన సాంకేతిక సహాయం, మార్గదర్శకత అందించాలని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను, ఆర్‌బీకే సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు కాకర్ల మధుసూదన్, ఐటీడీపీ అధ్యక్షుడు సింగవరపు సుబ్బారెడ్డి, కంభం వెంకటేశ్వర రెడ్డి, కంభం సుబ్బారెడ్డి, వ్యవసాయ అధికారి సిహెచ్. మదన్‌మోహన్, దుత్తలూరు ఆదర్శరైతు చుండి అంజిరెడ్డి, సొసైటీ సీఈవో లోకనాథ్ రెడ్డి, అలాగే ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

# నైపుణ్యాలు, ఉద్యోగాల కల్పన దిశగా కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ



- శ్రీ చైతన్య కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు అవగాహన సదస్సు
- యూనివర్సిటీ అడ్మిషన్ విభాగ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసులు రావు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్, బెంగళూరు క్యాంపుల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజనీరింగ్ కోర్సులు ప్రవేశానికి జాతీయస్థాయిలో ప్రతిభా పరీక్షని నవంబర్ 14 నుండి 18వరకు నిర్వహిస్తున్నట్లు కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ అడ్మిషన్ విభాగ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసులురావు తెలియజేశారు. అలాగే గురువారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ధనలక్ష్మీపురంలోని శ్రీ చైతన్య కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో జరిగే ఈ పరీక్షల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు 100 కోట్ల మేర మెరిట్ స్కాలర్ షిప్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే దేశవ్యాప్తంగా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కేఎల్ యూనివర్సిటీ 26వ ర్యాంకు (ఎస్ఐఆర్ఎఫ్) సాధించినట్లుగా తెలియజేశారు. అదేవిధంగా దేశ విదేశాల్లో ప్రఖ్యాత కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రపంచ సాంకేతిక సవాళ్లు అనుగుణంగా సమగ్ర నైపుణ్యల అభివృద్ధి దిశగా విద్యా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా గడిచిన 30 సంవత్సరాలుగా ప్రతిభ ఆధారితముగా విద్యార్థి యొక్క నైపుణ్యం మేరకు సంవత్సరానికి 40 లక్షల నుండి 75 లక్షల వరకు అత్యధిక వేతనాలు పొందిన వారు కూడా ఉన్నారని తెలియజేశారు. ప్రస్తుత విద్య సంవత్సరంలో ప్రపంచంలో ఉన్న బహుళ జాతి కంపెనీలు కేఎల్ డిమ్డ్ యూనివర్సిటీ లో ప్రతిభగల విద్యార్థుల కొరకు అన్వేషిస్తున్నామని, ఈ సంవత్సరంలో తమ విద్యార్థులు జాతి అంతర్జాతీయ కంపెనీలో 8600లకు పైగా ఫ్రీ క్యాంపస్ ప్లేస్ మెంట్స్ ఆఫర్ పొందారని తెలిపారు. అలాగే తమ విద్యార్థులు ఈనెల అక్టోబర్ 18న నింగిలోకి ప్రవేశపెట్టిన మూడు శాటిలైట్ ప్రయోగం విజయవంతమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ధనలక్ష్మీపురం శ్రీ చైతన్య కళాశాల డిజి శ్రీరామ్, ప్రిన్సిపాల్ డి.శ్రీధర్, ఎం.దిలీప్ కుమార్, కే.సురేష్‌బాబు, షేక్ ఇంతియాజ్, టి.వెంకటేశ్వర్లు, కే.సురేంద్రబాబు, ఎస్.ప్రియాంక, షేక్ షమీయ భాను, వి.సరిత రెడ్డి, కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంటర్నేషనల్ అడ్మిషన్ ఇన్‌చార్జ్ డాక్టర్ జెవి షణ్ముఖ కుమార్, ఆంధ్రప్రదేశ్ కర్ణాటక జోనల్ హెచ్‌పీ శివరామకృష్ణ, కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రకాశం, నెల్లూరు జిల్లాల రీజినల్ మేనేజర్లు కే.రాంబాబు, ఆర్.శేఖర్‌బాబు, జి.పార్థసారథి, షేక్ నాయబ్, పి.ఆంజనేయ వరప్రసాదరావు, మస్తాన్‌వలి, టి.రజిత లక్ష్మి, కే.సౌభాగ్య లక్ష్మి, కళ్యాణ్, కేఎల్ యూనివర్సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు ఆర్డీవో కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన

- భారత స్వాతంత్రోద్యమంలో వందేమాతర గీతం స్ఫూర్తి
- యువత దేశభక్తిని పెంపొందించుకోవాలి
- నెల్లూరు రెవిన్యూ డివిజన్ అధికారి నాగ సంతోష్ అనూష



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో నెల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారి నాగ సంతోష్ అనూష ఆధ్వర్యంలో వందేమాతరం గీతం 150 సంవత్సరాల సందర్భంగా వందేమాతరం గీతాలాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వందేమాతరం భారతదేశ జాతీయ గేయం. ఈ గీతాన్ని ప్రముఖ బెంగాలీ రచయిత బంకిం చంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7వ తేదీన మొదట సంస్కృతం, కొంత బాంగ్లా భాషలో రచించారు. ఇది 1882లో పబ్లిష్ చేయబడిన ఆయన రాసిన ఆనందమఠ్ నవలలో భాగం వందే మాతరం అంటే ఓ తల్లీ! నీకు నమస్కారాలని అర్థం. ఈ గీతం మాతృభూమిని పూజించే భావనను ప్రతిబింబిస్తుందని తెలిపారు. అదేవిధంగా భారత స్వాతంత్ర్య పోరాటంలో ఈ గీతం రణన్నినాదంగా మారి, దేశభక్తిని, జాతీయ భావాన్ని ప్రజలలో పెంపొందించడం జరిగిందని తెలియజేశారు. అలాగే లక్షలాది మంది భారతీయులను ఉద్యమం వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషించింది. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ దీనికి సంగీతం కూర్చి, 1896లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మొదటిసారిగా ఆలపించారు.స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ ఈ గీతంలోని మొదటి రెండు పద్యాలను అధికారిక జాతీయ గేయంగా స్వీకరించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి నిర్మలందబాబా మాట్లాడుతూ.. మన దేశ అభివృద్ధి కోసం, ఉన్నతి కోసం ప్రపంచ దేశాలలో భారతదేశ ఖ్యాతిని పెంచేందుకు ఆనాడు ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు స్ఫూర్తినిచ్చినటువంటి వందేమాతరం గేయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు అర్బన్ రెవెన్యూ అధికారి షైక్ షఫీ మాలిక్, నెల్లూరు డివిజన్ అధికారి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 28వ డివిజన్లో కళ్యాణ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నియోజకవర్గ పరిధిలోని 28వ డివిజన్‌లో టీడీపీ నాయకులు వేలూరు కళ్యాణ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితుల మధ్య ఆయన కేకును కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక 28వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ చెక్క సాయి సునీల్ విశ్వ సురేష్ రెడ్డి రాజేష్ పుష్పరాజ్ శంకర్ మల్లికార్జున్, రవి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వాసు బాబు రెవెన్యూ మొండి బకాయిల వసూళ్లకై నగరంలోని స్థానిక జేమ్స్ గార్డెన్, బృందా వనం తదితర ప్రాంతాలలో స్పెషల్ డ్రైవ్ శుక్రవారం నిర్వహించారు. బకాయి దారులను నేరుగా కలుసుకొని పన్నుల చెల్లింపుకై నోటీసులను జారీ చేశారు. నిర్దేశించిన సమయంలోపు బకాయిలు చెల్లించని పక్షంలో ఆస్తులను జప్తు చేసుకుంటామని హెచ్చరించారు. మొండి బకాయి దారులను గుర్తించి డిసెంబర్ 13వ తేదీ జరగనున్న నేషనల్ లోక్ అదాలత్ ద్వారా అపరాధ రుసుము వసూలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అదనపు కమిషనర్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగం ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల



**దుత్తలూరు/వింజమూరు, మేజర్‌న్యూస్ :** దుత్తలూరు మండలంలోని కొత్తపేటలో అత్యంత వైభవంగా శ్రీ అడివి పేరంటాలమ్మ శిఖర కలశ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై, భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేవాలయాలు మన సంస్కృతి, ఆచార వ్యవహారాలకు ప్రతిబింబాలుగా నిలుస్తాయని, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు గ్రామీణ ప్రజల్లో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తజనులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయంలో ఘన గీతాలాపన



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, శుక్రవారం ఉదయం నెల్లూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయం, గోమతి నగర్ వద్ద వందేమాతరం గీతాలాపన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వందేమాతరం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఆధ్యాత్మిక, దేశభక్తి ప్రేరణగా నిలిచిన ఈ గీతాన్ని 1882లో బంకించంద్ర ఛటర్జీ ఆనందమఠం నవలలో భాగంగా రచించారు. తల్లి భారతమాతను శక్తి, సౌందర్యం, ధైర్యం, ఔన్నత్యాల ప్రతిరూపంగా వర్ణించిన ఈ గేయం, స్వాతంత్ర సమరయోధులలో అపారమైన ఉత్సాహం నింపింది. 1937లో వందేమాతరంలిను జాతీయ గీతంగా దత్తత తీసుకున్నారు. భారత జాతీయోద్యమ చరిత్రలో ఈ గీతం ఎప్పటికీ అమరమైన స్ఫూర్తి చిహ్నంగా నిలుస్తుంది. దేశభక్తి స్ఫూర్తిని ప్రతిబింబించేలా వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా, జనసేన పార్టీ నాయకులు, నూనె మల్లికార్జున్ యాదవ్, గునుకుల కిషోర్, చంద్ర శేఖర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, రవి కుమార్, హరిరెడ్డి, మార్కెట్ సురేష్, గుర్రం కిషోర్, మహేష్ శర్మ, పవన్ యాదవ్, వర్షాచలం రాజేష్, పేనేటి శ్రీకాంత్, దివాణం సురేష్ బాబు, రాజశేఖర్, బాలు, హేమచంద్ర, షానవాజ్, శరవణ, వెంకటేశ్వర్లు, హరిబాబు, ప్రశాంత్, వరుణ్ కుమార్, సంతోష్, కళ్యాణ్, వర్షన్, వీర మహిళలు శాంతికల, నందిని, వాణి ఆఫీసు ఇన్‌చార్జ్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి, ఐక్యతల సారం వందేమాతర గీతం : జడ్పీ ఛైర్ పర్సన్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో భారత జాతీయ గీతం 'వందే మాతరం' 150వ వార్షికోత్సవం కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఇన్‌చార్జ్ సీఈఓ ఎల్.శ్రీధర్ రెడ్డితో కలిసి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒక మహత్తర ఘట్టమైన భారత జాతీయ గీతం 'వందే మాతరం' 150వ వార్షికోత్సవాన్ని మనం జరుపుకుంటున్నా మన్నారు. 1875లో బంకిమ్ చంద్ర చటోపాధ్యాయ రాసిన ఈ గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఒక ప్రేరణగా నిలిచిందని, తరువాత ఆయన రాసిన ఆనందమఠం నవలలో ఈ పాటకు స్థానం కల్పించార న్నారు. 'వందే మాతరం' అనే రెండు పదాలు భారతదేశం అనే తల్లికి వందనం చేసే గాఢమైన భావనను వ్యక్తం చేస్తుందని తెలిపారు. ఈ గీతం మనలో దేశభక్తి, త్యాగం, ఐక్యత అనే విలువలను నింపిందని, స్వాతంత్ర్య సమరయోధులు ఈ గీతాన్ని తమ హృదయ గీతంగా స్వీకరించారని, ఇది కేవలం ఒకపాట కాదు, అది భారత ఆత్మను ప్రతిబింబించే శబ్దరూపం అని అన్నారు. 'వందే మాతరం' అనే మాట పలికినప్పుడు మనలో ఒక శక్తి,




గర్వం, ఆత్మవిశ్వాసం ఉద్భవిస్తుందని ఈ సందర్భంగా అరుణమ్మ చెప్పారు. ఈ 150వ వార్షికోత్సవం సందర్భంగా, మనం మన దేశానికి సేవ చేసే ప్రతిజ్ఞను మరల నెమరు వేసుకుంటూ, మన భాష, మన సంస్కృతి, మన విలువలను కాపాడుతూ భారత దేశాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే బాధ్యత మనపై వుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ సిబ్బందితో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలపై ఏడీ ఆఫీస్ ముందు ధర్నా : సీపీఐ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం చేనేత కార్మికులు నిర్వహిం చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలి ఆగస్టు ఏడో తారీఖున చేనేత జాతీయ దినోత్సవం రోజు చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచితంగా హామీ ఇచ్చారు. నెల్లూరులోని ఆరు ఎకరాల 90సెంట్లు ఆప్కో స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి, ఇల్లు లేని ప్రతి చేనేత కార్మికునికి మూడు సెంట్లు భూమిలో పక్కా ఇళ్లతోపాటు మగ్గం షెడ్‌ని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి. వస్త్ర ఉత్పత్తులపై రకాల రిజర్వేషన్ చట్టాన్ని కఠినంగా అమలు పరచాలి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత ఉత్పత్తులపై విధించిన జీఎస్టీని వెంటనే రద్దు పరచాలి, లేక రియంబర్స్మెంట్ చేయాలి. నేతన్న నేస్తంలో భాగంగా 250వేల రూపాయలు ప్రతి చేనేత కార్మికునికి, అద్దె ఇంట్లో మగ్గం నేసే ప్రతి చేనేత కార్మికునికి వర్తింపజేయాలి. ప్రతి చేనేత మహిళా చేనేత కార్మికురాలికి ప్రసూతి సమయంలో ఆరు నెలలు 3వేల రూపాయలు లెక్కన అందజేయాలి. చేనేత ముద్ర లోన్లు తీసుకున్న ప్రతిసారి సబ్సిడీని వర్తింపజేయాలి. రాష్ట్రంలోని సహకార సంఘాలకు రావాల్సిన 127 కోట్ల రూపాయలు వడ్డీతో పాటు విడుదల చేయాలి. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు రాబోవు బడ్జెట్లో 2000 కోట్ల రూపాయలు ప్రకటించాలి. ముంథా తుఫాను వలన నష్టపోయిన చేనేత కార్మికులకు ప్రభుత్వ అధికారులు సహాయం అందించాలి. నెల్లూరు ఏడి ఆఫీస్ ముందు నవంబర్ 7 ఉదయం 11 గంటలకు ధర్నా నిర్వహించడం జరిగింది దీనిలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని సౌత్ మోపూర్, నారాయణరెడ్డిపేట, వావిళ్ళ బుచ్చిరెడ్డిపాలెం, పెద్ద పుతేడు, మనుబోలు, మడమనూరు, కసుమూరు తదితర 10 గ్రామాల నుండి చేనేత కార్మికులు వందమంది పాల్గొన్నారు. ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు పడవల సుబ్రహ్మణ్యం, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పముజుల హరి, జిల్లా సహాయ కార్యదర్శి మన్నెం రాంబాబు, చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షులు బూదవరపు బాలాజీ, సోమా గోపాలు, చేనేత కార్మికులు చింతలపూడి శ్రీనివాసులు, పముజుల చంద్రయ్య, పృధ్వి బాలాజీ, చప్రం సుధాకర్, గౌరైదశయ్య, పేరి చెట్ల వెంకటరత్నం, చప్రం శేషయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొని కే.బాలసుబ్రమణ్యం హ్యాండ్లూమ్ డీఓకి వినతిపత్రం అందజేశారు.

# తల సేమియా చిన్నారులకు రెడ్‌క్రాస్ సేవలు ఉన్నతమైనవి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం రెడ్‌క్రాస్‌లో తల సేమియా వ్యాధి చేత బాధప డుతున్న చిన్నారులకు అందిస్తున్న సేవలు ఉన్నతమైనవని కావలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య తెలిపారు. శుక్ర వారం అలేఖ్యబి శ్రీకాంత్ దంపతులు రెడ్‌క్రాస్ తల సేమియా సెంటర్ను పర్యవేక్షించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఏడుగురు



చిన్నారులకు మందులు పౌష్టిక ఆహారాన్ని అందించారు. చిన్నారుల తల్లిదండ్రులను పరామర్శించినారు. కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తల సేమియా ఆసుపత్రిలో చిన్నారులకు అందిస్తున్న సేవలు గురించి వారికి వివరించారు. అనంతరం ఎఎంసి చైర్మన్ పోతు గంటి అలేఖ్య మాట్లాడుతూ.. కావలి రెడ్‌క్రాస్ పాలకమండలి ఆహ్వానం మేరకు తల సేమియా సెంటర్‌ను పర్యవేక్షించామని, గత సంవత్సరం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించిన ఈ వైద్యశాల అనతి కాలంలోనే ఆదరణ పొందడం అభినందనీయమని తెలిపారు. కావలి లాంటి చిన్న పట్టణంలో అత్యాధునికమైన వైద్యశాల అందుబాటులో ఉండడం కావలి పరిసర ప్రాంతాలే కాక గుంటూరు, ప్రకాశం జిల్లాల నుండి తల సేమియా చిన్నారులు చికిత్స కోసం ఇక్కడికి రావడం వారికి ఉచితంగా రక్తం ఎక్కించడంతోపాటు మందులు పౌష్టికాహారం చిన్నారులతో కలిసి వచ్చే తల్లిదండ్రులకు భోజన సదుపాయం కూడా కల్పించడం ఉన్నతమైనదని తెలిపారు. ఈ వైద్యశాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవి ప్రకాష్, వైస్ చైర్మన్ కె.హరి నారపరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ రమ్య తదితరులు పాల్గొన్నారు.

# బోధనా పద్ధతులపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ఏపీ మోడల్ స్కూల్ నందు బోధనా పద్ధతులపై ఉపాధ్యాయులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమాలు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఎంఈఓ-2 డి.సాయిప్రసాద్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. పాఠశాలలలో ఎస్ఏఎల్‌టి ప్రోగ్రాంలో భాగంగా 3నుండి 5తరగతులు వరకు చదువుతున్న విద్యార్థుల బోధన అభ్యసన ప్రక్రియ ఎలా జరుగుతుంది. విద్యాబోధనలో భాగంగా ఉపాధ్యాయుల, విద్యార్థుల భాగస్వామ్యం ఎలా ెఉందని పరిశీలించేందుకు టీచ్ టూల్ అబ్జర్వర్‌గా ఎంపికైన 11మంది ఉపాధ్యాయులకు మాస్టర్ ట్రైనర్స్ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్




కె.శ్రదీపు, చిరమన జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు ఏ.వాణి, శిక్షణ కార్యక్రమంలో పాల్గొని శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం ఈనెల 7, 8వ తేదీలలో రెండు రోజులపాటు జరుగుతుంది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంకు కోర్స్ డైరెక్టర్‌గా ఎంఈఓ డి.సాయిప్రసాద్ వ్యవహరించారు.

## ఘనంగా వందేమాతరం ఆవిర్భావ వేడుకలు




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వందేమాతరం గీతం ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఉదయగిరి పట్టణంలో పోలీసులు, అధికారులు విద్యార్థుల తో కలిసి అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి మెయిన్ బజార్ గుండా బస్టాండ్ సెంటర్ వరకు నినాదాలతో కూడిన ర్యాలీ చేపట్టారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి వందేమాతరం గీతం ప్రాముఖ్యతను వివరించారు. అలాగే పలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రార్థనా సమయంలో వందేమాతరం గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మోహన్రావు, ఎంఈఓలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు. ప్రధానోపాధ్యాయుడు జీ.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వీఎస్‌యూలో 'వందే మాతరం' 150వ వార్షికోత్సవం




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో 'వందేమాతరం' గీతం ఆవిర్భవించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది అందరూ కలిసి వందే మాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించగా, విశ్వవిద్యాలయ ప్రాంగణం దేశభక్తి స్ఫూర్తితో మార్మోగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉపకులపతి ఆచార్య అల్లంశ్రీనివాసరావు మాట్లాడుతూ.. 'వందేమాతరం' గీతం భారత స్వాతంత్ర్య సమరయోధులలో దేశభక్తిని రగిలించిన అజరామర గీతం. బంకిమ్ చంద్ర చట్టర్జీ రాసిన ఈ గీతం భారతమాత మహిమను ప్రపంచానికి పరిచయం చేసింది అని తెలిపారు.దేశప్రేమ, ఐక్యత, త్యాగస్ఫూర్తి వంటి విలువలను విద్యార్థులు తమ జీవితాల్లో అవలంబించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో రిజిస్ట్రార్ డా. కె.సునీత, ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, పరీక్షల నియంత్రణ అధికారి డా. ఆర్.మధుమతి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. అల్లం ఉదయశంకర్, డా. ఆర్‌విఎస్ఎస్ నాగభూషణ రావు, డా. సిహెచ్ ప్రసూనా తదితరులు పాల్గొన్నారు. విభిన్న విభాగాల డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## సెమినార్‌లో సత్తా చాటిన విద్యార్థులు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి వృత్తి విద్య నైపుణ్య ప్రతిభ సెమినార్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ సత్తా చాటారు. జిల్లా ప్రథమ స్థానం నెల్లూరు పట్టణంలోని కెవిఎన్ఆర్ హైస్కూల్ చెందిన విద్యార్థులు, రెండవ స్థానం ఉదయగిరి గవర్నమెంట్ హై స్కూల్ చెందిన విద్యార్థులు, మూడోస్థానం సీతారాంపురం ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు,ఆపైరల్ మేడప్స్ విభాగంలో జిల్లా స్థాయిలో చాటారు. విద్యార్థులలో ప్రతిభను గుర్తించి వారిని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాలా చేసిన ఉపాధ్యాయినిలు రాగి కళ్యాణి, మూరం నందిని, లక్ష్మిలను అధికారులు అభినందించారు. మొదటి స్థానంలో నిలిచిన కేవిఎన్ఆర్ విద్యార్థులు 14న జరనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో అమరావతిలో పాల్గొంటారని, ప్రధానోపాధ్యాయులు విజయ ప్రకాష్ తెలిపారు. తమ స్కూల్ నుంచి రిటైల్ విభాగంలో సైతం మొదటి స్థానంలో నిలిచారని, దీనికి కారకులైన ఉపాధ్యాయుని భవానిని ఆయన అభినందించారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తటవర్తి వాసు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆర్యవైశ్య రాష్ట్ర డైరెక్టర్ తట్టపర్తి వాసు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తట్టవర్తి వాసులను నియమించారు. ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు డూండీ రాకేష్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి గోంట్ల రామ్మోహన్ రావు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పాల శ్రీనివాసరావు గుప్తా చేతుల మీదుగా ఈ నియామక పత్రాన్ని అందించారు. అనంతరం రాష్ట్ర వైశ్య ఫెడరేషన్ ఉపాధ్యక్షులు తట్టపర్తి వాసు మాట్లాడుతూ.. నా మీద నమ్మకం ఉంచి నాకు అప్పజెప్పిన ఈ బాధ్యతను నమ్మకంగాను ఉంటానని శక్తి వంచన లేకుండా ఈ ఫెడరేషన్కు పని చేస్తానని తెలిపారు.

# విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండాలి : ఆత్మకూరు ఆర్డీవో బి.పావని

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు దేశభక్తి కాకిగి ఉండాలని ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని సూచించారు. వందేమాతర గీతం రచించి ఆలపించి 150 ఏళ్లు అయిన సందర్భంగా ఆ జాతీయగీతం ప్రాముఖ్యతను తెలుపుతూ శుక్రవారం ఆత్మకూరు గురుకుల పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని గురుకుల పాఠశాలలో నిర్వహించిన వందేమాతర గీతాలాపన కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో బి.పావని ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. మొదట వందేమాతరం గీత రచయిత బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి పూలాభిషేకంతో నివాళులు అర్పించారు. అనంతరం వందేమాతర గీతాన్ని విద్యార్థులు ఆలపించారు. వందేమాతరం గీతంలోని అంశాల గురించి పలువురు వక్తలు విద్యార్థులకు వివరిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో బి.పావని తోపాటు ఆత్మకూరు సిఐ గంగాధర్, ఆత్మకూరు డివిజన్ డిప్యూటీ డీఈఓ ఎంవి జానకిరామ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రూత్, పాఠశాల



అధ్యాపకులు విద్యార్థులు హాజరయ్యారు.. ఆర్డీవో బి.పావని మాట్లాడుతూ.. వందేమాతరం జాతీయగీతం రచించి ఆలపించి 150 ఏళ్లు అయిన సందర్భంగా దానిని గుర్తు చేసుకుంటూ ఆ గీతం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని విద్యార్థులకు నేటి తరానికి వివరంగా తెలిపే కార్యక్రమం ఇదని వందేమాతరం గీతం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని విద్యార్థులకు వివరించి ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు.

# వందేమాతరం గీతం ఆలంపించిన జన సైనికులు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్యం సాదించి దాదాపు 80 సంవత్సరాలు గడుస్తున్నా భారతదేశం మరిచిన ప్రగతి కోసం ఉద్యమస్ఫూర్తితో నడుస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలు కనుగునంగా పని చేద్దాం. మన దేశ స్వాతంత్ర్య పోరాట సమయంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఉద్యమ స్ఫూర్తిని నింపిన మంత్రం వందేమాతరం. బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన ఈ గేయం నేటికీ 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయులందరూ వందేమాతరం ఆలపించాల్సిందిగా కేంద్రప్రభుత్వం, గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలతో శుక్రవారం నెల్లూరు సిటీ రాంజీ నగర్ నందు ఉదయం 10 గంటలకు జన సైనికులు వందేమాతర గీతం ఆలంపించారు. ఆ రోజున వందేమాతరం అని పలికితే జైలు పాలు చేశారు. కాశ్మీరు నుంచి కన్యాకుమారి దాకా ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన ఈ గేయం ఎప్పుడు ఆలపించినా రోమాలు నిక్కపొడుచుకుంటాయి. గుర్తు చేసుకుంటూ భావితరాలకి ఉద్యమ స్ఫూర్తిని అందిద్దాం.. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, పట్టణ కార్యదర్శి హేమచంద్ర యాదవ్, సంయుక్త కార్యదర్శి శరవణ, 49వ డివిజన్ నాయకులు హరి, 2వ డివిజన్ నాయకులు నాగేంద్రబాలు, 18వ డివిజన్ నాయకులు వర్షన్, 48వ డివిజన్ నాయకులు ప్రతాప్, 20వ డివిజన్ నాయకులు వరుణ్, కార్పొరేషన్ నాయకులు కృష్ణారెడ్డి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు

- **వాహనం సీజ్, 4,170 కేజీలు బియ్యం స్వాధీనం**
- **వీటి విలువ 9లక్షలు, 6-ఏ కేసు నమోదు**



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** రేషన్ బియ్యం అక్రమ రవాణాపై విజిలెన్స్ అధికారులు చాకచక్యంగా దాడులు నిర్వహించి 6-ఏ కేసు నమోదు చేసి, వాహనం సీజ్ చేసిన సంఘటన పొదలకూరు మండలంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి విజిలెన్స్ అధికారుల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. గత కొంత కాలంగా వెంకటగిరి నుంచి పొదలకూరు మీదుగా నెల్లూరుకు రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోంది. అక్రమ రవాణాపై నిఘా పెట్టిన విజిలెన్స్, సివిల్ సప్లయ్స్ అధికారులు శుక్రవారం బొలెరో వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా దాడులు జరిపి మరుపూరు వద్ద వాహనాన్ని పట్టుకున్నారు. 111 ప్లాస్టిక్ సంచులలో 4,170 కేజీలు రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని, ఏపీ39డబ్ల్యూఏ 5910 నెంబరు గల బొలెరో వాహనాన్ని సీజ్ చేసి 6-ఏ కేసు నమోదు చేశారు. బియ్యం అక్రమంగా తరలిస్తున్న యజమాని ఎ.సతీష్, డ్రైవర్ సాల్మాన్ పై పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సిఐ షేక్ సుభాని, సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసిల్దార్ ఇండ్ల రవిలు మాట్లాడుతూ పట్టుబడిన బియ్యంవిలువ రూ.2,02,245లు ఉంటుందని, వాహనం విలువ రూ.7 లక్షలు కాగా మొత్తం విలువ రూ.9,02,245గా నిర్ధారించినట్లు వివరించారు. ఈ దాడుల్లో మరుపూరు వీఆర్‌ఓ రాజా, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# బ్యాంకులకు కేటాయించిన లక్ష్యాలను అధిగమించాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** బ్యాంకులకు కేటాయించిన రుణ లక్ష్యాలను అధిగమించాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ మణిశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక స్త్రీశక్తిభవనంలో సీతారామపురం, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు, మర్రిపాడు మండలాలకు చెందిన బ్యాంకర్లు, వెలుగు, పశు సంవర్ధక, వ్యవసాయ శాఖ అధికారులతో ఏం ఎల్బీసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాల రికవరీ నూరు శాతం పూర్తి చేయాలన్నారు. స్వయం సహాయ గ్రూపులు తీసుకునే రశాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మెట్ట ప్రాంతం కావడంతో రైతులు డైరీఫామ్లు ఏర్పాటుకు అధిక రుణాలు మంజూరు చేయడంతోపాటు వారు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఖాతాదారుల ఖాతాలకు ఎన్పీసీఐ అనుసంధానం చేయాలన్నారు. దీని అనుసంధానం ద్వారా ప్రభుత్వ పథకాలకుసంబంధించిన నగదు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమవుతోందన్నారు. బ్యాంకులు ఖాతాదారులకు మెరుగైన సేవలందించి వారి నుంచి పిర్యాదులు




రాకుండా చూసుకోవాలన్నారు ప్రధానంగా స్వయం సహాయ సంఘాల రుణాల రికవరీపై దృష్టిసారించాలన్నారు. అనంతరం బ్యాంకర్లు, ఇతర శాఖల సిబ్బంది సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చొరవ జాపుతామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు రవిశంకర్, కాశయ్య, జయదేవ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో వైసీపీ సంతకాల సేకరణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం టెక్కె 17వ వార్డులో శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో, పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి సూచనలతో రాష్ట్రంలో జరుగుతున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అరికట్టేందుకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ కమిటీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ మీరా మొహిదిన్, 17వ వార్డు ఇన్‌చార్జ్ బేకరీ మస్తాన్, ఖాజా మస్తాన్, గోరి యస్దానీ, రఫీ, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నేచర్ ఈవెంట్స్ ఎక్స్‌పో



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్డులోగల మహేశ్వరిపరమేశ్వరి కళ్యాణమండపంలో 'నేచర్ ఈవెంట్స్ ఎక్స్‌పో' ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేది నుండి 12వ తేది వరకు నిర్వహించనున్నట్లు నేచర్ ఈవెంట్స్ ఎక్స్‌పో నిర్వాహకులు కిరణ్ కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శనివారం నుంచి నెల్లూలో జరిగే ఆర్గానిక్ మేళాకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని చెప్పారు. సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులు వినియోగించడం వల్ల ప్రజలు అన్ని విధాలా ఆరోగ్యంగా వుంటారన్నారు. ఈ మేళాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రెండు రాష్ట్రాలలోని వ్యవసాయ ఉత్పత్తిదారుల ప్రదర్శన, అమ్మకాలు జరుగనున్నాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రెండు రాష్ట్రాల ప్రజలతోపాటు నెల్లూరు జిల్లా, నగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ పి.సత్యవేణి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజ్ కుమార్, కార్పొరేటర్ నేతాజీ వేదవతిలు పాల్గొంటారని తెలిపారు.

## వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వందేమాతరం గీతం రచింపబడి 150 సంవత్సరాలు జరిగిన సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక మాశిలామణి వైద్యశాల నందు శుక్రవారం వైద్యాధికారి కే.మాశిలామణి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు బంకించంద్ర చటర్జీ ఆనాటి బ్రిటిష్ వారి పాలన పట్ల భారతీయులను చైతన్య కల్పించేందుకు వందేమాతరం గీతాన్ని రచించారన్నారు. మన ప్రధాన నరేంద్ర మోడీ ప్రతి గ్రామంలో పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలలో విద్యాలయాలలో ఈ వందేమాతర గీతాన్ని ఘనంగా ఆలపించాలని తెలుపునిచ్చారన్నారు. ఈ గీతం ప్రతి భారతీయుని గుండెలో నిజమైన ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపారు. ఈ గేయం ఆలకించేందుకు పేద ధనిక భేదం లేదని ప్రతి ఒక్కరూ ఈ గీతాన్ని ఆలపించవచ్చున్నారు వందేమాతర గీతాలాపన దినోత్సవం ఒక పండుగగా జరుపుకోవాలని బ్రిటిష్ వారి గుండెల్లో బాకు లాగా ఈ గీతం పని చేసిందని ఆ గీతం వారికి గుండెలను అదే విధంగా చేసిందన్నారు ఈ గీతం 1000 ఫిరంగి గుండ్ల శక్తి కంటే పదివేల శక్తివంతమైనదని అన్నారు ప్రతి ఒక్కరూ ఈ గీతాన్ని ఆలాపించి దేశభక్తిని వ్యక్తపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్ హెప్సిబా శాలిని మల్లికార్జున్ శాంతి కీర్తి దీనా .ప్రేమలీల తిరుమలేష్ విజయ్ తదితరులు ఉన్నారు.

## ఎన్జీ రంగాకు ఘన నివాళులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో శుక్రవారం ఎన్జీ రంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర సమరయోధుడు, పార్లమెంట్ సభ్యుడైన ఎన్జీ రంగా భారత రైతాంగ ఉద్యమ పితగా పేరుప్రఖ్యాతలు సంపాదించారన్నారు. ప్రభుత్వం నుంచి పద్మవిభూషణ్ పురస్కారం సైతం అందుక ఉన్నారు. ఆయన జీవితాన్ని ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఎన్జీ రంగా చిత్రపటానికి అధ్యాపకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు గోపికృష్ణ లావణ్యకుమారి, దుర్గాప్రసాద్, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన గేయం వందేమాతరం

**● దేశ చరిత్రలో వందేమాతరానికి ప్రత్యేక స్థానం**
**● జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్య సంగ్రామంలో భారతీయులను ఏకతాటిపైకి తీసుకొచ్చి స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన మహోన్నత దేశభక్తి గేయం వందేమాతరం అని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వందేమాతరం గేయం ఔన్నత్యాన్ని కీర్తించారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, అధికారులు, సిబ్బంది వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ.. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వందేమాతరం దేశభక్తి గేయాన్ని ఆలపించి ఆ గేయం గొప్పతనాన్ని, కీర్తిని మరొకసారి గుర్తుకు తెచ్చుకుంటున్నట్లు చెప్పారు. వందేమాతరం గేయం భారతదేశ చరిత్రలో ఒక ధృడమైన మైలురాయిగా కలెక్టర్ చెప్పారు. యావత్ భారత జాతిని సంఘటితం చేసి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడంలో వందేమాతరం గీతం కీలక భూమిక పోషించిందన్నారు. సమాజంలో నేటికీ ఈ వందేమాతరం స్ఫూర్తి అవసరమన్న కలెక్టర్, మతాలు వేరైనా, భాషలు వేరైనా మొదట మనమంతా భారతీయులమనే విషయాన్ని గ్రహించి, అందరూ ఐకమత్యంగా దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. వందేమాతరం గీతాలాపన అనంతరం జిల్లా కలెక్టర్ సిబ్బంది అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ విజయకుమార్, కలెక్టరేట్ పరిపాలనాధికారి తుమ్మా విజయకుమార్, మత్స్యశాఖ జేడి శాంతి, ఐఅండ్‌పిఆర్ డీడీ వేణుగోపాల్‌రెడ్డి, డీఈ శివశంకర్, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కృష్ణపట్నంలో కుట్టు శిక్షణ.. ఉత్పత్తి కేంద్రం ప్రారంభోత్సవం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామ కేంద్రంగా ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ ఉత్పత్తి కేంద్రాన్ని శుక్రవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రారంభించారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా సామాజిక బాధ్యతలో భాగంగా ఏకేపీఎల్ యాజమాన్యం ఆధ్వర్యంలో అదాని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్– అదా నీ ఫౌండేషన్ ఈ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సోమిరెడ్డి కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కృష్ణపట్నం గ్రామ కేంద్రంగా ఉపాధి కల్పించే విధంగా సంవత్సరానికి 600మంది మహిళలకు కుట్టు శిక్షణ కల్పించడం సంతోషకరంగా ఉందన్నారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏకరూప దుస్తులు కుట్టే విధంగా చర్య తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అన్ని ప్రాజెక్టులు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేయాలని ఆయన పేర్కొన్నారు. సిఎస్ఆర్ నిధులతో ముత్తుకూరు మండలంలో సుమారు ఏడు కోట్ల రూపాయలతో ఆధునిక హైస్కూల్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే సోమిరెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా కృష్ణపట్నంలో వెటర్నరీ హాస్పిటల్ నిర్మాణం చేస్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గ్రామస్తులకు చెప్పడం జరిగింది. శిక్షణ పొందుతున్న మహిళలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఫౌండేషన్ చెప్తుందని పేర్కొన్నారు. జిల్లాలో గిరిజన కుటుంబాలకు పరిశ్రమల యాజమాన్యాలు సహకారం ఇవ్వాలని ఎమ్మెల్యే అన్నారు. ఏకేపీఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ మాట్లాడారు. మహిళలు స్వయం ఉపాధిలో అగ్రగామిగా నిలుస్తూ ముందుకు సాగాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రభావిత గ్రామాలకు విద్యా వైద్యం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకేపీఎల్ వైస్ ప్రెసిడెంట్ గంటా వేణుగోపాల్, సిఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్, పోర్టు అధికారులు మృత్యుంజయ రామ్, రమేష్, మురళీ, మండల టిడిపి అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, ఎంపీడీవో నాగమణి, సెక్రటరీ వెంకటేశ్వర్లు, స్థానిక అధికార పార్టీ నాయకులు రాగాల శివ కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సోమనాథ స్వామి, సాయిబాబా నూతన ఆలయ మహా ప్రతిష్ఠ

**ముఖ్యఅతిథులుగా ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల**



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం సోమవరప్పాడు గ్రామంలో విశేష భక్తిశ్రద్ధల మధ్య చేవూరి జనార్ధన్‌రెడ్డి, సులోచనమ్మ దంపతుల చేతుల మీదగా నిర్మించిన శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ సోమనాథ స్వామి, శ్రీ సాయిబాబా నూతన ఆలయ మహా ప్రతిష్ట మహోత్సవం ప్రముఖ పండితుల మంత్రోచ్చారణల మధ్య వేద ఘోషలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర సందర్భానికి పురస్కరించుకుని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఈ దైవ కార్యంలో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవాలయం నిర్మాణం గ్రామ అభివృద్ధికి, ఆధ్యాత్మిక వికాసానికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు, దాతలు సమిష్టిగా కృషి చేసి ఆలయ నిర్మాణం పూర్తి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, స్థానిక నాయకులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం అద్భుత గేయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వందేమాతరం గేయం అద్భుతమైదని, రచయిత చిరస్మరణీయుడని ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు మన మంతా కూడా, ఒక మహానుభావుని స్మరించుకుంటూ స్వాతంత్ర సంగ్రామం, అనంతరం ప్రచురించబడిన మొదటి దేశభక్తి గీతం వందేమాతరం రచించబడిన రోజని ఆయన పేర్కొన్నారు. ఈ గేయం రచించి ఈనాటికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఆయనే స్వర్గీయ బంకిం చంద్ర చటర్జీ అని ఆయన భారతీయ కవి మాత్రమే కాదు. పాత్రికేయులు కూడా, కేంద్ర ప్రభుత్వా ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుమేరకు మంత్రి ఆనం సూచనమేరకు ఆత్మకూరు పట్టణంలోని 17, 19, 20వ వార్డులకు సంబంధించిన సచివాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించామని కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన నాయకులతో, సిబ్బందితో, కలసి వందేమాతర గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు నాయకులు నాగులూరు చిన్నబ్బయ్య, వినయ్ తుల్లా, సచివాలయ, అడ్మిన్ మోహినిస, సచివాలయ సిబ్బంది. పాల్గొన్నారు.

# వీఎస్‌యూ పరిశోధకుడికి డాక్టరేట్



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి అన్నవరపు వెంకటేశ్వర్లుకు డాక్టరేట్ లభించింది. డాక్టర్ పి.త్రివేణి పర్యవేక్షణలో 'బెన్జోఫ్యూజ్డ్ ఐదు, ఆరు అణు వలయాల హెటరోసైక్లిక్ సమ్మేళనాల ఏకదశ సంశ్లేషణ'పై చేసిన పరిశోధనకు ఈ గౌరవం దక్కింది. ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత తదితరులు ఆయనను అభినందించారు.

# బోధనా పద్ధతులపై ఉపాధ్యాయులకు శిక్షణ




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బీసీ కాలనీ జడ్పీ ఉన్నత పాఠశాలలో బోధనా పద్ధతులపై ఉపాధ్యాయులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో–2 శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు బోధన పద్ధతులను పరిశీలించుకోవాలన్నారు. బోధన పద్ధతులను అనుసరిస్తూ విద్యాబోధన చేస్తే విద్యార్థుల అభ్యసన ఫలితాలు మెరుగపర్చవన్నారు. ఈ శిక్షణ ద్వారా బోధనా పద్ధతుల్లో నాణ్యత పెరిగి ప్రతిభావంతమైన విద్యాబోధన విద్యార్థులకు అందుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నూర్జహాన్, రిసోర్సుపర్సన్లు నాయబ్, కరీముల్లా, అరాపత్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల అవినీతిపై విచారణ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా సైదాపురం మండలం రామసాగరం పంచాయతీలోని 2016–17 అప్పటి ప్రభుత్వం మరుగుదొడ్లను మంజూరు చేసింది మంజూరు చేసిన మరుగుదొడ్లను నిర్మించకపోవడం లబ్ధిదారులపైన నిర్మించినట్లు బిల్లులు నమోదు చేసుకొని 35లక్షల పైన దోచుకున్నట్టు పలు ఆరోపణలు రావడంతో వెంకటేష్ అనే వ్యక్తి కేంద్ర జల శక్తి అధికారులకు ఫిర్యాదు చేయడంతో గురువారం కేంద్ర బృందం అధికారి రామకృష్ణ గ్రామంలో విచారణ జరిపి సైదాపురం మండల కేంద్రంలోని మీడియా సమావేశం ఏర్పాటు చేసి రామ సాగరం పంచాయతీలో జరిగిన అవినీతిపై పూర్తి విచారణ జరిపి నివేదికను జిల్లా కలెక్టర్‌కి అందజేయడం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మరుగుదొడ్లపై విచారణ జరపడం జరిగింది అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ విచారణ అధికారులు నాగరాజు, ముని మనోజ్, సిబ్బంది శ్రీకాంత్, శీను, హరిప్రియ, వంశీ, అంజనీ ఉన్నారు.

# ఇద్దరు అధ్యాపకులకు నూతన బాధ్యతలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఇద్దరు అధ్యాపకులకు కొత్త బాధ్యతలు అప్పగించారు. బయోటెక్నాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం ఎండోవ్‌మెంట్ స్కీమ్ అసోసియేట్ డైరెక్టర్‌గా, పర్యాటక నిర్వహణ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.నీలమణికంఠ ఎస్టేట్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు చేతులమీదుగా శుక్రవారం సాయంత్రం పరిపాలన భవనంలో వీరు నియామక ఉత్తర్వులను స్వీకరించారు.